## మేధాశక్తిపెంపుతో లక్ష్యాన్ని చేరుకోవచ్చు

టీఎస్‌డబ్ల్యుఆర్‌డీసీ జగద్గిరిగుట్ల కళాశాలలో హార్ట్‌ఫుల్‌నెస్ శిక్షణ శిబిరం ప్రారంభోత్సవంలో ట్రైనర్స్, అధ్యాపకులు, విద్యార్థులు.

**శామీర్‌పేట,మార్చి28:** విద్యార్థులతో పాటు అధ్యాపకులు మెదడును ప్రశాంతంగా ఉంచుకోవాలని కేఎన్‌పీ రావు హార్ట్‌ఫుల్‌నెస్ ట్రైనర్ మాజీ గ్రూప్ 1 అధికారి ఎంఎస్ఎన్ రెడ్డి అన్నారు. శామీర్‌పేటలోని టీఎస్‌డబ్ల్యుఆర్‌డీసీ జగద్గిరిగుట్ట కళాశాలలో గురువారం హార్ట్‌ఫుల్‌నెస్‌పై మూడు రోజుల ట్రైనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేధాశక్తి పెంపొందడంతో పాటు నేర్చుకున్న పాఠాలు, ఎంచుకున్న లక్ష్యాలను సాధించవచ్చున్నారు. అనంతరం అధ్యాపకులకు హార్ట్‌ఫుల్‌నెస్ యోగిక్ ఫీచోలాజీ బుక్‌ను అందరికి అందజేశారు. కార్యక్రమంలోఅధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు

**కీసర, మార్చి 28:** అసైన్డ్‌భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ అశోక్‌కుమార్ హెచ్చరించారు. కీసర మండలంలోని చీర్యాల్, కీసర, యాద్గార్‌పల్లి గ్రామాల్లోని అసైన్డ్‌భూమిలో అక్రమంగా ప్లాట్లు చేసి నిర్మాణాలు చేపడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

## అధికారులకు వినతి

**శామీర్‌పేట, మార్చి 28:** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను అధికారికంగా శామీర్‌పేట మండల కార్యాలయాల వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించాలని రాష్ట్ర దళితసేనా శామీర్‌పేట మండల అధ్యక్షుడు వజ్జెల మురళి కోరారు. గురువారం జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. శామీర్‌పేటలో జిల్లా స్థాయి వేడుకలు నిర్వహించాలని కోరడం జరిగిందన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక

మాట్లాడుతున్న యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వర్‌రావు

**శామీర్‌పేట, మార్చి 28:** తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ మేడ్చల్ సర్కిల్ నూతన కార్యవర్గం అధ్యక్షుడిగా అలియాబాద్ సెక్షన్‌కు చెందిన చిలసాగరం గౌతమ్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మేడ్చల్ సర్కిల్ సమావేశంలో గురువారం యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వర్‌రావు ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా రవి(హైదర్‌నగర్ సెక్షన్), శ్రీకాంత్(జీడిమెట్ల), కార్యదర్శిగా ఓబులేష్(అల్విన్‌కాలనీ సెక్షన్), సహాయ కార్యదర్శిగా దస్రునాయక్(సూరారం ఎస్ఎస్), సంయుక్త కార్యదర్శిగా ప్రసాద్(విజయ్‌నగర్ ఎస్ఎస్), కోశాధికారిగా వాసు(హైదర్‌నగర్), కమిటీ సభ్యులుగా రమేశ్(వేమన కాలనీ లైన్స్), రవీంద్రబాబు(భాగ్యనగర్ సెక్షన్), ప్రవీణ్(భాగ్యనగర్), రమేశ్(అల్విన్‌కాలనీ సెక్షన్), మోహన్(గాజుల రామారం సెక్షన్)లను ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు రవీందర్, ప్రసాద్‌రాజు, మధు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠ పూజలు

కీసరగుట్టలో అమ్మవారి విగ్రహాలకు పూజలు నిర్వహిస్తున్న వేదపండితులు

**కీసర, మార్చి 28:** కీసరగుట్టలో శ్రీ పోచమ్మ, శ్రీ ఎల్లమ్మ, శ్రీ ఈదమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవ పూజలు గురువారం ఉదయం వేదపండితులు బబ్బులు పంతులు ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ బెలిదే రమేశ్‌గుప్త ప్రారంభించారు. ఈనెల 31వ తేదీ వరకు గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలతో పాటు బొడ్రాయి పండుగ వేడుకలను నిర్వహించనున్నారు.

## హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో వాకర్స్‌నుద్దేశించి మాట్లాడుతున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్

**రామంతాపూర్,మార్చి 28:** పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో వాకర్స్‌ను గురువారం బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ కలిశారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరున 66 హామీలు,400 సమస్యలను ప్రస్తావించారన్నారు. మూడు నెలల్లో సీఎం రేవంత్‌రెడ్డికి కండ్లు నెత్తికి ఎక్కాయన్నారు .ఓటర్లు విజ్ఞులు రాజకీయాల పట్ల పూర్తి అవగాహన ఉన్నావారన్నారు. మంచి మనుస్సుతో ఆశీర్వదించి ఓటు వేసి తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ ఎస్ ప్రభాకర్, గడ్డం సాయికిరణ్, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు, పారుపల్లి హనుమంతారావు,కొత్తపల్లి రమేశ్,ఊరె నగేశ్‌గుప్తా,రాగిలతా వెంకట్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

### యాదగిరిగౌడ్‌కు ఈటల పరామర్శ

**మేడ్చల్ కలెక్టరేట్:** దమ్మాయిగూడ సీనియర్ నేతపాండాల యాదగిరి గౌడ్ తల్లి ఆండాలు ఈనెల 27న మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఈటల గురువారం యాదగిరిగౌడ్ ఇంటికి వచ్చి కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ చైర్మన్ చంద్రారెడ్డి, బీజేపీ నాయకులు విక్రమ్‌రెడ్డి,మాజీ సర్పంచ్ అనురాధ పాల్గొన్నారు.

### 15 నుంచి బిట్స్‌లో ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ అంతర్జాతీయ సదస్సు

**జవహర్‌నగర్, మార్చి 28:** బిట్స్ ఫిలానీ క్యాంపస్‌లో ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ అంతర్జాతీయ సదస్సును ఏప్రిల్ 15, 16న నిర్వహిస్తున్నట్లు బిట్స్ ఫిలానీ అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భవిష్యత్తు అంచనాలు, బోధన పద్ధతులు, నమూనాలు, ఆవిష్కరణ, ఇన్నోవేటివ్ లెర్నింగ్ సొల్యూషన్స్ వంటి అంశాలపై దేశంలోని వివిధ యూనివర్సిటీల ప్రొఫెసర్లు హాజరవుతారని అన్నారు. ఏప్రిల్ 15, 16న ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ అంతర్జాతీయ సదస్సును నిర్వహిస్తున్నామని, ఆసక్తి గల ప్రొఫెసర్లు, విద్యార్థులు బిట్స్ ఫిలానీ క్యాంపస్‌లో వివరాలు తెలుసుకోగలరని పేర్కొన్నారు.

విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేస్తున్న ఐఎస్‌టీఈ అధ్యక్షుడు కాకా సాహెబ్, చైర్మన్ వేముల మల్లారెడ్డి




శశివదనే టీజర్ ప్రదర్శనలో పాల్గొన్న హీరో హీరోయిన్‌లు రక్షిత్, కోమలి

# ప్రతిభా సామర్థ్యాలతోనే ఉద్యోగాలు

**మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో వార్షికోత్సవంలో ఐఎస్‌టీఈ అధ్యక్షుడు ప్రతాప్‌సిన్హా**

**మేడ్చల్, మార్చి28:** ప్రతిభా సామర్థ్యాలు ఉన్న విద్యార్థుల కోసం సమాజం ఎదురు చూస్తుందని, నైపుణ్యాలు ఉంటే ఉద్యోగాలు వెతుక్కుంటూ వస్తాయని జాతీయ సాంకేతిక విద్య సొసైటీ(ఐఎస్‌టీఈ) అధ్యక్షుడు డాక్టర్ ప్రతాప్‌సిన్హా కాకా సాహెబ్ దేశాయ్ అన్నారు. మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టాపూర్‌లోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం కళాశాల వార్షికోత్సవం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల్లో కేవలం 17 శాతం మాత్రమే తమ చదువుకు సంబంధించిన రంగాల్లో ఉంటున్నారని, మిగితా వారు 83 శాతం ఇతర రంగాలకు వెళ్లడం విచారకరమన్నారు. విద్యార్థి దశలో నైపుణ్యాలను సొంతం చేసుకుంటే సమాజంలో ఉద్యోగ అవకాశాలకు కొదువ లేదన్నారు. విద్యార్థులు ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయి కి ఎదిగే సామర్థ్యాన్ని సొంతం చేసుకోవాలని ఆయన సూచించారు. ఎన్నికల కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యార్థులకు సమాజ హితం కోసం కృషి చేయాలన్నారు. తమ ఆవిష్కరణలతో గ్రామాలకు సేవలు అందించాలన్నారు. అనంతరం చదువులో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వచ్చే నెల 19న విడుదలవుతున్న 'శశివదనే' సినిమా టీజర్‌ను హీరో రక్షిత్, హీరోయిన్ కోమలి ప్రసాద్ సమక్షంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ వేముల మల్లారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీధర్ రెడ్డి, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కండక్టర్‌కు తోటి ఉద్యోగుల సాయం

**మేడ్చల్, మార్చి 28 :** అనారోగ్యంతో బాధపడుతున్న ఉద్యోగికి తోటి ఉద్యోగులు సాయం చేశారు. తలా కొంత డబ్బులను పోగు చేశారు. ఆ మొత్తాన్ని ఆయనకు అందజేసి, మానవత్వాన్ని చాటుకుకున్నారు. మేడ్చల్ ఆర్టీసీ డిపోలో పని చేసే కండక్టర్ శ్రీనివాస్ గౌడ్ పక్షపాతం బారిన పడి, ఇబ్బంది పడుతున్నాడు. ఆయన కుటుంబానికి అండగా నిలవాలని తోటి ఉద్యోగులు సంకల్పించారు. తలా కొంత డబ్బులు వేసుకొని, రూ.95,830 మొత్తాన్ని సేకరించారు. అందులో రూ.21వేలతో నిత్యావసర సరుకులను కొనుగోలు చేశారు. మిగితా రూ.74,830 నగదు అందజేశారు. కార్యక్రమంలో డీసీ లక్ష్మయ్య, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

నగదు, సరుకులను అందజేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

# ఓటు నమోదుపై అవగాహన కల్పించాలి

**మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 28:** ఓటు నమోదు చేసేలా స్వీప్ ద్వారా వందశాతం ఓటర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, ఎన్నికల స్వీప్ నోడల్ అధికారి సాంబశివరావు సూచించారు.గురువారం కలెక్టరేట్ వీసీ హాల్‌లో నిర్వహించిన కోర్ కమిటీ సమావేశంలో నోడల్ అధికారి మాట్లాడుతూ జిల్లాలోని 5 నియోజకవర్గాల్లో స్వీప్ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, జిల్లాలో స్వీప్ కార్యాచరణ పకడ్బందీగా అమలు చేయాలన్నారు.యువత వందశాతం ఓటు నమోదు చేసేలా స్వీప్ ద్వారా 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేయాలని, పోలింగ్ కేంద్రానికి వెళ్లి తప్పనిసరిగా ఓటు వేసేలా క్యాంపస్ అంబాసిడర్లు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం ఎక్కువగా ఉంటుందని,పట్టణ ప్రాంతాల్లో ఓట్టింగ్ శాతం పెరిగేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు కృష్ణారెడ్డి, కోర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కోర్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, ఎన్నికల స్వీప్ నోడల్ అధికారి సాంబశివరావు

## మేడ్చల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా హనుమంత్ రెడ్డి

నూతన కార్యవర్గ సభ్యులు

మేడ్చల్, మార్చి 28 : మేడ్చల్ అడ్వోకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా చీదు హన్మంత రెడ్డి ఎన్నికయ్యారు. గురువారం 2024-25 సంవత్సరానికి సంబంధించి మేడ్చల్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పదువులకు ఎన్నికలు జరుగగా, మిగితా పదవుల ఏకగ్రీవంగా జరిగాయి. బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి హన్మంత రెడ్డి, ఉప్పల్ అనిల్‌కుమార్, ప్రభాకర్ రెడ్డి పోటీ పడ్డారు. మొత్తం 210 ఓట్లు ఉండగా 196 పోలయ్యాయి. అందులో హన్మంత్ రెడ్డికి 99 ఓట్లు, 91 ఉప్పల అనిల్‌కుమార్ వచ్చాయి. ప్రభాకర్ రెడ్డికి కేవలం 6 ఓట్లు మాత్రమే వచ్చాయి. తన సమీప అభ్యర్థి అనిల్‌కుమార్‌పై హన్మంత రెడ్డి 8 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కాగా ప్రధాన కార్యదర్శి పదవికి లింగారెడ్డి, పవన్‌కుమార్ పోటీ పడ్డారు. లింగారెడ్డికి 117 ఓట్లు రాగా పవన్‌కుమార్‌కు 79 ఓట్లు వచ్చాయి. 38 ఓట్ల మెజార్టీతో పవన్‌కుమార్ గెలుపొందారు. ఎన్నికల అధికారులుగా రామకృష్ణ, ధనుంజయ్ వ్యవహరించారు.

## లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

**మేడ్చల్,మార్చి28:** లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని, లింగ నిర్ధారణ చేసే కేంద్రాలపై చట్టపరంగా తీసుకునే చర్యలకు బాధ్యులు కావాల్సి ఉంటుందని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి రఘునాథస్వామి హెచ్చరించారు.డీఎంహెచ్‌వో అధ్యక్షతన జిల్లా స్థాయి సలహా సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గర్భధారణ పూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ ప్రక్రియ నిషేధ చట్టం, సోనోగ్రఫి కేంద్రాలు, జన్యు సలహా కేంద్రాలు, జన్యు ప్రయోగశాలలు, ఇమేజింగ్ కేంద్రాల ఏర్పాటుకు వస్తున్న దరఖాస్తులపై చర్చించారు.తాజా సంస్థలు, గతంలో ఉన్న సంస్థల పునరుద్ధరణ దరఖాస్తులపై చర్చించి ఆమోదించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ లింగ ఎంపిక నిషేధం అన్నారు. చట్టంలో పేర్కొన్న ప్రత్యేక సందర్భాల్లో కాకుండా ఇతర ప్రయోజనాల కోసం లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంసీహెచ్, పీసీపీఎన్‌డీటీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ గీతాప్రసాద్, సలహా సంఘం సభ్యులు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ డి.స్వర్ణలత, పీఆర్‌వో అరుంధతి, ఏపీపీ రాఘేవంద్ర, కుమార కృపా, హైమావతి, ఎన్జీవో ఏంజెలా డేవిస్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి రఘునాథస్వామి

# ఓటీఎస్‌ను వినియోగించుకోండి: డీసీ

మియాపూర్, మార్చి 28 : ఆస్తిపన్నును సకాలంలో చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పాటును అందించాలని చందానగర్ సర్కిల్ డీసీ వంశీకృష్ణ పేర్కొన్నారు. ఆస్తిపన్ను బకాయిలపై వడ్డీ మాఫీకి ప్రకటించిన ఓటీఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చందానగర్ సర్కిల్ వ్యాప్తంగా ఓటీఎస్ కింద రూ.41 కోట్ల మేర ఆస్తిపన్ను బకాయిలు లక్ష్యంగా ఉన్నట్లు, ఇప్పటి వరకు రూ.5 కోట్ల వరకు వసూలైనట్లు డీసీ తెలిపారు. సర్కిల్ పరిధిలో మొండి బకాయిదారులకు వారెంట్‌లను జారీ చేస్తున్నట్లు, ఇప్పటికే 30కి పైగా జారీ చేశామన్నారు. ఆస్తిపన్ను బకాయిలను 90శాతం వడ్డీ రాయితీతో ఏకకాలంలో చెల్లించేందుకు ప్రకటించిన ఓటీఎస్‌కు మార్చి 31 తుది గడువు అని డీసీ వంశీకృష్ణ పేర్కొన్నారు. సర్కిల్ పరిధిలో ఓటీఎస్ కింద నెలకొన్న ఆస్తిపన్ను బకాయిలపై రూ.20కోట్లకు పైగా వడ్డీ మాఫీ వర్తించిందన్నారు. పన్ను బకాయిదారులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పన్ను చెల్లింపులను గడువులోగా చెల్లించి వడ్డీ రాయితీ పొందాలని డీసీ వంశీకృష్ణ కోరారు.



చందానగర్ సర్కిల్ పరిధిలో ఓ వాణిజ్య సంస్థ నుంచి రూ.11లక్షల ఆస్తిపన్ను బకాయి చెక్కు అందుకుంటున్న చందానగర్ సర్కిల్ ఆస్తిపన్ను విభాగం అధికారులు. ఈ సంస్థకు రూ.3లక్షలకు పైగా వడ్డీ రాయితీ లభించింది.

## క్రీడాకారుడికి అభినందన

థాయిలాండ్‌లో జరిగిన అంతర్జాతీయ థాయి మార్షల్ ఆర్ట్స్ గేమ్స్‌లో కాంటాక్ట్ ఫైట్‌లో గోల్డ్‌మెడల్ సాధించిన విశాల్‌ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత మెడల్స్ సాధించాలని అభినందించారు. కార్యక్రమంలో కోచ్‌లుఉన్నారు.
– కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 28

## చర్చి ప్రారంభం

ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఫేజ్ 2లో న్యూజెరూసలేం మినిస్ట్రీస్ ప్రార్థన మందిర పునఃప్రతిష్ట కార్యక్రమం గురువారం జరిగింది. కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాస్టర్ సహా భక్తులకు ఆయన శుభాకాంక్షలు తెలిపపారు. కార్యక్రమంలో ఫిలిప్, భాస్కర్, యాదగిరి, రవీందర్ పాల్గొన్నారు.–మియాపూర్, మార్చి 28

## పరిజ్ఞానం పెంపొందించుకోవాలి

దుండిగల్,మార్చి28 : సైబర్ సెక్యూరిటీ రంగంలో పెను మార్పులు చోటు చేసుకుంటున్నాయని, వాటిని గమనిస్తూ సాంకేతికాభివృద్ధికి అనుగుణంగా తమ పరిజ్ఞానం పెంపొందించుకోవాలని వీఎన్‌ఆర్‌వీజేఐఈటీ కళాశాల ప్రధానాధ్యాపకులు ఉద్బోధించారు. గురువారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, ప్రగతినగర్‌లోని వీఎన్‌ఆర్ విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ(వీఎన్‌ఆర్‌వీజేవ ఈటీ) కళాశాలలోని సీఎస్ఈ (సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్) ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ అండ్ డేటా సైన్స్ విభాగం ఆధ్వర్యంలో క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో సాంకేతికాభివృద్ధి, కెరియర్ అవకాశాల గురించి వర్క్‌షాప్ నిర్వహించారు. క్లౌడ్ సెక్యూరిటీ అలయన్స్ (సీఎస్ఏ) బెంగళూరు ఛాప్టర్, ఐఎస్‌సీ-2 ఛాప్టర్ హైదరాబాద్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యశాలలో సుమారు 530 మంది విద్యార్థులు పాల్గొనగా.. డిజిటల్ సెక్యూరిటీకి సంబంధించిన వివిధ రంగాలకు చెందిన నిపుణులు, నిష్ణాతులు డేటా, అప్లికేషన్స్, క్లౌడ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి రంగాల్లో భద్రతాపరమైన సాంకేతిక పరిజ్ఞానంపై వివరించారు. ఈ కార్యశాల ప్రారంభోత్సవంలో కళాశాల ప్రధానాధ్యాపకులు సీడీ.నాయు డు, బీ.చెన్నకేశవరావు, సీఎస్‌డీఎస్ విభాగాధిపతి ఎమ్.రాజశేఖర్, సీఎస్ఏ బెంగళూరు ఛాప్టర్ అధ్యక్షురాలు దీవదారి పాల్గొన్నారు.

## ఆటో చోరీ చేసిన వ్యక్తికి రిమాండ్

**ఘట్‌కేసర్,మార్చి28:** ఆటోను చోరీ చేసిన వ్యక్తిని పోచారం పోలీస్టేషన్ పోలీసులు గురువారం రిమాండ్‌కు పంపారు. పోలీసుల కథనం ప్రకారం.. అన్నోజిగూడకు చెందిన నానావత్ చందర్ తన ఇంటి ఎదుట ఆటోను పార్కు చేశాడు.గురువారం ఉదయం ఆ ఆటో కనిపించడం లేదు. దీంతో చందర్ పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు దర్యాప్తు చేస్తున్న క్రమంలో రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సాయిరెడ్డి గూడెంకు చెందిన వి.వీరేశ్‌కుమార్ ఇంటి వద్ద ఆటో కనిపించింది. పోలీసులు విచారించి ఆటోను స్వాధీనం చేసుకొని నిందితుడు వీరేశ్‌కుమార్ రిమాండ్‌కు తరలించారు.

## చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

**ఘట్‌కేసర్,మార్చి28:** చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి చెందింది. ఈ సంఘటన పోచారం పోలీస్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం పోచారం మున్సిపాలిటీ యంనంపేట్ గ్రామంలో కర్రె యాదమ్మ(80)ఆటో దిగి బంధువుల ఇంటికి వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా, రాంపల్లి నుంచి ఘట్‌కేసర్ వైపు వెళుతున్న ఆటో ఆమెను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వృద్ధురాలికి తీవ్ర గాయాలు కాగా దవాఖానకు తరలించిగా చికిత్స పొందుతూ ఆమె గురువారం మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## బాలుడి వైద్యానికి 'నవద్వీప ఫౌండేషన్' ఆర్థిక సాయం

కొండాపూర్, మార్చి 28: కాలిన గాయాలతో చికిత్సను పొందుతున్న బాలుడి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయమందించి హైటెక్‌సిటీలోని మైహోం నవద్వీప ఫౌండేషన్ తమ ఉదారతను చాటుకున్నది. బస్వరాజ్(3) ఆడుకుంటూ ఎత్తులో ఉన్న వస్తువును తీసుకునేందుకు వెళ్లి వేడి నీటి బకెట్‌లో జారి పడ్డాడు. దీంతో తీవ్రంగా గాయపడి, స్థానికంగా ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చుల నిమిత్తం నవద్వీప ఫౌండేషన్ రూ. 1,45,000 బాలుడి తండ్రి శాంతికుమార్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు సామర్ల సత్యనారాయణ, శేషు కుమారి, ప్రసన్న, ప్రొఫెసర్ ప్రసాద్ రావు, డాక్టర్ రమణబాబు, రవి గంటి, సత్యానందం, వెంకటేశ్వర్లు, రాధాక్రిష్ణ, ప్రసాద్ రావు,పాల్గొన్నారు.

# వైభవంగా కన్యకాపరమేశ్వరి రాజగోపుర ప్రతిష్ఠ



కన్యకాపరమేశ్వరి ఆలయంలో భక్తులకు అనుగ్రహభాషణం చేస్తున్న మాధవనందస్వామి

**రామంతాపూర్,మార్చి 28:** రామంతాపూర్ వెంకట్‌రెడ్డినగర్‌లోని శ్రీ కన్యకాపరమేశ్వరి ఆయల రాజగోపుర ప్రతిష్ఠ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఉదయం స్థాపిత దేవతా హోమాలు,శాంతి పౌష్టిక హోమాలు,మహాపూర్ణాహుతి,తదితర కార్యక్రమాలు జరిగాయి.

శ్రీగురు మదనానంద శారదాపీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామి చేతుల మీదుగా గాలి గోపుర ప్రతిష్ఠ నిర్వహించారు. అనంతరం భక్తులనుద్దేశించి అనుగహభాషణం చేశారు. దైవ కార్యక్రమాలు విశేషంగా జరగడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ నరేంద్రకాప్రె, ఆలయ వ్యవస్థాపకులు గంజి రాజమౌళిగుప్తా దంపతులు, టూరిజం అభివృద్ధి మాజీ చైర్మన్ ఉప్పల్ శ్రీనివాస్‌గుప్తా, ఉడుతా పురుషోత్తం గుప్తా, సంబుపాండయ్య,బోనిగిరి శ్రీనివాస్ గుప్తా,శ్రవణ్,రమేశ్‌గుప్తా,తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటిని పొదుపుగా వాడుకోవాలి

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 28 : తాగునీటిని పొదుపుగా వాడుకోవాలని కూకట్‌పల్లి జలమండలి జీఎం అంబటి ప్రభాకర్‌రావు అన్నారు. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా గురువారం జలమండలి పరిధిలోని పలు ప్రాంతాల్లో అవగాహన నిర్వహించారు.

## ప్రభుత్వ పాఠశాలకు కుర్చీల వితరణ

**కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 28:** మూసాపేట ప్రభుత్వ(బాలురు)ఉన్నత పాఠశాలకు హైదరాబాద్ వైశ్య యూత్ అసోసియేషన్ సంస్థ 10 కుర్చీలను వితరణగా అందించారు. గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సంతోష్‌కుమార్ హాజరయ్యారు.